بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 14.04.2017 (Telugu)**

## గౌ॥ ప్రొఫెసర్ డాక్టర్ అష్ఫాఖ్ అహ్మద్ అమరులు,
## గౌ॥ మౌల్వీ ఎచ్ నాసిరుద్దీన్ గారు జమాఅత్ ముబల్లిఘ్ (భారత్),
## గౌ॥ రాకుమారులు మిర్జా ఖుర్షీద్ అహ్మద్ గారి సతీమణి గౌ॥ రాకుమారి అమతుల్ వహీద్ బేగం గార్ల సద్గుణముల విశ్వాసపూరిత ప్రస్థావన

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 14.04.2017 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

కొన్ని స్థానిక ఏర్పాట్ల గురించి మొదట హుజూర్ పలు విషయములు సూచించారు. అనంతరం ఇట్లనిరి. నేటి ఖుత్బా కొరకు నేను వేరే అంశమును ఆలోచించియుంటిని. కాని స్వర్గీయులైన కొందరి అంత్యక్రియ ప్రార్థన చదవించవలసి యుండెను. వారి గురించి కొన్ని విషయములు తెలిసినవి. అందుకే వారి గురించే మాట్లాడాలని నేడు నేను ఆలోచించాను. వీరిలో ఒకరు అమరులు. ఒకరు మురబ్బి, మరొకరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనవరాలు. వీరి కొన్ని సద్గుణములు జమాఅత్‌లోని ఒక శ్రేణి కొరకు ఆదర్శముగా యున్నవి. మనలోని చాలా మందికి ఆచరించవలసిన ఆదర్శవంతమైన చాలా విషయములు గలవు. అనేకులకు వీరిలో గునపాఠములు గలవు. ఈ అమరుల గురించి సంక్షిప్తంగా ప్రస్తావించే బదులు వివరంగా చెప్పాలని నేను భావించాను. నాకు తెలిపిన ప్రతి ఒక్కరి జీవిత చరిత్ర లేదా నాకు తెలిసిన ప్రకారము వీరు ఎలా యుండిరనగా مَّنۡ قَضٰی نَحۡبَہٗ ప్రకారము యుండిరి. వీరు తమ ప్రతిజ్ఞలు, ఉద్దేశములు, సంకల్పములను పూర్తి చేసే విధముగా యుండిరి. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చుచు తమ జీవితమును గడిపిరి. ఇదే స్థితిలో అల్లాహ్ తఆలా ఆస్థానములో చేరిరి. వీరిలో మొదటి వారు అమరులైన మన సోదరులు ప్రొఫెసర్ డాక్టర్ అష్ఫాఖ్ అహ్మద్ గారు గత శుక్రవారము అమరులైనారు. ప్రొఫెసర్ డా॥ రిటైర్డ్ అష్ఫాఖ్ అహ్మద్ గారు షేఖ్ సుల్తాన్ అహ్మద్ లాహోర్ గారి కుమారులు. వీరి వయసు 68 సం॥లు. గత శుక్రవారము జుమా ప్రార్థన కొరకు తమ కారులో బైతుత్తౌహీద్‌నకు బయలు దేరిరి. మార్గమధ్యలో ఒక మోటర్ సైకిల్‌పై వచ్చిన అహ్మదియ్య జమాఅత్ శత్రువు వారిపై కాల్పులు జరిపి వారిని అమరులు చేసెను. اناللہ وانا الیہ راجعون.

ఈ అమరుని కుటుంబములో వీరి తాత గౌ॥ షేఖ్ అబ్దుల్ ఖాదిర్ గారి ద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లుధ్యానాలో పర్యటించిన కాలములో అహ్మదియ్యత్ వచ్చినది. అల్లాహ్ తఆలా కృపానుసారము వీరు మూసీగా యుండిరి. ఖిలాఫత్‌తో అతి ప్రేమపూర్వక సంబంధము కలిగి యుండిరి. తహజ్జుద్ నమాజ్ చదివేవారు, అతిథులకు మర్యాదలు చేసేవారు, ప్రజా సేవ చేసేవారు, పదవిదారుల పట్ల విధేయులు, వినమ్రతపూర్వక వ్యక్తులు. జమాఅత్ సేవలో సదా ముందుండేవారు. చాలా గొప్ప సత్ప్రవర్తనలు కలిగియుండిరి. ఇస్లాం ప్రచారము చేయుటకు అతి ఉత్సాహము కలిగియుండిరి. అందరితో కలిసిమెలిసి యుండడం వలన తమ విద్యార్థులు, తోటి ప్రొఫెసర్లలో చాలా మెప్పు పొందియుండిరి. తమ తోటి ప్రొఫెసర్లను భోజనముకై ఇంటికి ఆహ్వానించేవారు. తద్వారా

చాలా ప్రభావిత రూపంలో జమాఅత్ పరిచయం చేసేవారు. కనుక కొన్ని సందర్భాలలో వారికి బెదిరింపులు కూడ వచ్చేవి. అయినను ఎన్నడు వారు లెక్క చేయలేదు. ఇది సాధారణ విషయమని అనేవారు. బాల్యము నుండే వారిలో జమాఅత్ సేవాభావము అధికముగా యుండెను. జమాఅత్ స్థాయిలో, ఉపశాఖల స్థాయిలో వివిధ శాఖలలో సేవ చేశారు. సబ్జజార్‌లో నివసించుచున్నందున ఆ ప్రాంత సదర్, నాయిబ్ జయీమె ఆలా స్థాయిలో ఉత్తమ రీతిలో సేవ చేయు అనుగ్రహము పొందారు. ఈ సంవత్సరం వారు దావతె ఇలల్లాహ్ కార్యదర్శిగా అమారత్ అల్లామా ఇక్బాల్ టౌన్ లాహోర్‌లో నియమించబడిరి. ఎంతో ఉత్తమ రీతిలో దావతె ఇలల్లాహ్ కార్యక్రమమును ప్రారంభించిరి. ప్రణాళికలు రచించిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబె రహ్మహుల్లాహ్ హయాంలో వారొక స్వప్నము చూసిరి. వారి సోదరుని కథనము ప్రకారము ఆ స్వప్నము ఇట్లుండెను. మా వీధిలో గల ఒక అహ్మదియేతరుల మస్జిద్‌లో ఇట్లు ప్రకటన అగుచున్నది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబె పరమపదించారు. ఇంటి లెటర్ బాక్స్‌లో ఒక చిన్న కత్తి పడియున్నది. ఎమ్.టి.ఏ. ద్వారా ప్రకటన ప్రసారం కావడంతో ఈ స్వప్నము పూర్తయినది. కత్తి చూడడం వారి అమరత్వానికి సూచిక. మా సోదరుడు మా కంటే ముందుకు వెళ్ళిపోయాడు. కుటుంబమునకు పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టారు. కుటుంబములో మొదటి అమరుడై మా అందరి కొరకు ఆదర్శముగా నిలిచారు. అల్లాహ్ ఆఆలా వారి స్థాయిని పెంచుగాక! వారికి ఆరుగురు సోదరులు, ఒక సోదరి యుండగా అందరు విదేశాల్లోనే యుంటున్నారు.

రెండవ కీర్తి శేషులు గౌ॥ ఎచ్. నాసిరుద్దీన్ ముబల్లిఘ్ ఇంచార్జి ఈస్ట్ గోదావరి, భారత్ గారి గురించి ప్రస్తావించవలసి యున్నది. 07 ఏప్రిల్ 2017 తేదీన గోదావరి నదిలో మునిగి 42 సం॥ల వయసులో మృతి చెందారు. انالله وانا اليه راجعون సంఘటన జరిగిన రోజు సికింద్రబాద్ గౌ॥ అమీర్ గారు, ఇంకొందరు జమాఅత్ సభ్యులతో వంగళపూడి జమాఅత్‌లో ఫజర్ నమాజ్ తరువాత నదికి వెళ్లారు. ఈత మంచిగానే వచ్చేది. అక్కడ కొందరి వ్యక్తులతో ఈత కొడుచుండగా అదృశ్యమైనారు. మత్స్యకారుల సహాయంతో వెతకగా ఒక గంట తరువాత నది ఒడ్డున భౌతీకకాయం లభించినది. కీర్తి శేషవుని తండ్రి ఏ. షాహుల్ హమీద్ తమ ప్రాంతము కావాశెరి (కేరళ) లో మొదటి అహ్మదీయులు. వారి ద్వారనే అక్కడ జమాఅత్ ఏర్పడినది. వారి తల్లి చేలకేరిలో ఆరంభ అహ్మదీయులలో ఒకరు. కీర్తి శేషవులు 2000 సం॥లో విద్యాభ్యాసం పూర్తి చేసుకొని ఖాదియాన్ నుండి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రములలోని వివిధ చోట్ల విజయవంతమైన ముబల్లిఘ్‌గా సేవలందించారు. మృతి చెందిన సమయంలో పశ్చిమ గోదావరి జిల్లా ముబల్లిఘ్ ఇంచార్జిగా నియమించబడిరి. వారి సతీమణి ఇట్లు తెలిపారు. కేవలం జమాఅత్ సెంటర్ మాత్రమే యున్న చోట్ల కూడ వుండవలసివచ్చినది. అక్కడ భార్యాపిల్లలతో కలిసి నమాజ్ చేసి, దర్స్ ఇచ్చేవారు. ఈ పరంపర మరణించుటకు ఒక రోజు ముందు వరకు కూడ కొనసాగినది. మురబ్బీలు, ముబల్లిఘ్‌లకు ఇందులో గుణపాఠము గలదు. జమాఅత్ సభ్యుల గృహములు దూరమున్నందున ఎవరు రాకున్నా తమ కుటుంబీకులతో కలిసి నమాజ్ బాజమాఅత్ చదవవలెను. వారి భార్య ఇంకా ఇట్లు తెలిపిరి. వారు కామారెడ్డిలో యున్నప్పుడు అక్కడ లీఫ్‌లెట్స్ పంచిపెట్టగా వారికి తీవ్ర వ్యతిరేకత ఎదురైనది. వ్యతిరేకులు ఘోరంగా కొట్టినారు. కాని అల్లాహ్ తఆలా దయతో మాత్రమే వారు ప్రాణాలతో బయటపడ్డారు. ఇంకా వారి భార్య ఇట్లు తెలిపారు. మీకు తీవ్ర వ్యతిరేకత ఎదురగుచున్నది. ఇక్కడి పరిస్థితులు చాలా ప్రమాదకరంగా యున్నందున కేరళకు తబాదలా కావాలని దరఖాస్తు పెట్టుకోండని నేను వారితో అన్నాను. కాని వారిట్లు సమాధానమిచ్చారు. సరే, శత్రుత్వమును చూపి నేను కేంద్రమునకు వ్రాసినచో వారు తబాదాలా కూడ చేయవచ్చును. కాని ఇక్కడ నివసించుచున్న అహ్మదీయులను

ఎక్కడికి తబాదలా చేద్దాము. శత్రుత్వము అలాగే యుండును. కనుక వ్యతిరేకతకు భయపడి వెళ్లిపోవడం సరికాదు. అందుకే మనము మన అంకిత ప్రతిజ్ఞను పూర్తి చేయవలెను. మనము జీవితమును త్యాగము చేసి వచ్చాము. మనమిక్కడే యుందాము, యుండవలెను. ఒక వేళ అమరత్వము లభించినచో అంత కంటే గొప్ప భాగ్యము ఇంకేమున్నది. అందుకే మనమిక్కడే యుందాము.

ఇంకా నిరాడంబరత ఎలా యుండెననగా వారి సతీమణి ఇట్లు తెలిపిరి. ఎలాంటి ఫర్నీచర్ ఎన్నడు కొనుగోలు చేయలేదు. ఇంట్లో స్వంత ఫర్నీచర్ ఏమియును లేకుండెను. వారు సదా ఇట్లనేవారు. మనము జీవితమును అంకితం చేశాము. జమాఅత్ చెప్పిన చోట మనము పోవలెను. కనుక ఫర్నీచర్ గాని, గృహోపకరణాలు గాని మన తక్షణ తబాదాలాకు ఎన్నడు ఆటంకము కలిగించకూడదు. జమాఅత్ మనకిచ్చిన వసతులతోనే మనము సరిదిద్దుకోవలెను. ఒక జీవిత సమర్పితుని కొరకు ఇది కూడ ఒక ఆదర్శమే.

గత సంవత్సరం అమలాపురంనకు తబాదలా అయ్యెను. అక్కడ పిల్లలకు పవిత్ర ఖుర్ఆన్ చదివించే విషయమును ఎంతగా పాటించేవారనగా ప్రతి రోజు ఒక కిలోమిట్ నడిచి లేదా సైకిల్ మీద వెళ్లి పవిత్ర ఖుర్ఆన్ చదివించి వచ్చేవారు. ముబల్లిఘీన్లకు, మురబ్బీలకు ఇది ఒక ఉదాహరణే.

వారి సతీమణి ఇంకా ఇట్లు తెలిపారు. వారు అతిథులకు చాలా మర్యాదలు చేసేవారు. పిల్లలకు సెలవులు అయినప్పుడు లేదా పాఠశాల సెలవుల సమయమున నేను కేరళకు వెళ్ళినప్పుడు ఇంట్లో వుండకపోవడంతో అతిథులు వచ్చినప్పుడు ఇబ్బందిని చూపేవారు కాదు. స్వయముగా అన్నము వండి అతిథులకు వడ్డించేవారు. ఇంతకు ముందు ప్రస్తావించినట్లు అమరత్వము గురించి వీరిలో చాలా కోరిక యుండెను. వారిట్లు తెలిపారు. నేను పదే పదే హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హును, మా కీ॥శే॥ తండ్రిని స్వప్నములో చూశాను. నా తండ్రి నా వైపు సంజ్ఞ చేయుచు నన్ను పిలిచుచున్నారు. ఒక రకంగా ఈ విధముగా కూడ వారు అమరత్వమును పొందారు. ధర్మ సేవ కొరకు పోయి యుండగా, అక్కడే ధార్మిక పర్యటనలోనే మృతిచెందారు. ఇది కూడ ఒక రకమైన అమరత్వమే. చాలా దుఆలు చేసేవారు. అందరితో కలియతిరిగే వారు. ప్రచార మైదానములో నిర్భయులుగా యుండిరి. చాలా సార్లు వ్యతిరేకులు వారిని బంధించి కొట్టారు. మౌల్వీలు వారిని భయంకరంగా కొట్టిన విషయమును నేను కూడ ఒక నా ఖుత్బాలలో లేదా సంఘటనలు వినిపించే జల్సా ఉపన్యాపములో వినిపించాను. వీరి తల్లి చాలా పెద్ద వయస్కురాలు. భార్య, ఇద్దరు పిల్లలను వెనుక విడిచిపెట్టారు. వీరికి ఇద్దరు పెద్ద సోదరులు గలరు. ఒకరు సులెమాన్ గారు అమీర్ జిల్లా పాల్ఘాట్, కేరళ. మరొకరు ఎచ్. షంసుద్దీన్ నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్‌లోని మలయాళం సెక్షన్‌లో సేలవందించు అనుగ్రహము పొందుచున్నారు.

వీరితో పాటు సేవలందించు అనుగ్రహము పొందిన ముబల్లిఘ్ నవీదుల్ ఫతహ్ షాహిద్ గారిట్లు వ్రాశారు. మౌలానా ఎచ్.నాసిరుద్దీన్ గారు అహ్మదియ్య జమాఅత్ అభివృద్ధి కొరకు ప్రతి పని చేయుటకు సిద్ధముగా యుండేవారు. చాలా ప్రేమించే వ్యక్తి. విద్యా బోధన ప్రకారము ఆచరించేవారు. క్రమం తప్పకుండా తహజ్జుద్ చదివేవారు. ప్రతి రోజు నిర్విరామంగా బోధించేవారు, సంస్కరణ చేపట్టేవారు. కార్యాలయ అనివార్య పనుల కొరకు ప్రతి రోజు సమయము కేటాయించేవారు. పెద్దలను గౌరవించుట వారిలో గల ప్రత్యేక లక్షణము. చిన్నారులను కూడ ఎంతో అప్యాయంగా పలకరించేవారు. వ్యతిరేకులను లెక్క చేయకుండా నిర్భయంగా ప్రతి రోజు (ప్రచారానికి) బయటికి వెళ్లేవారు. కనుక వారికి తెలిసిన అహ్మదియేతరుల సంఖ్య కూడ ఎక్కువగానే యుండెను. ఎందకనగా వారితో

కూడ చాలా ప్రేమపూర్వకంగా కలిసేవారు. అందరు మెచ్చిన మనిషి. వారి నుదుట చిరాకును గాని కోపమును ఎన్నడు చూడలేదు. తమ వెంట గల ముఅల్లిమీన్లతో కూడ మంచిగా వ్యవహరించేవారు. వారి అవసరాలను సదా గుర్తించేవారు. అందరితో ఎలా ప్రేమపూర్వకంగా యుండేవారనగా వారిని కలిసిన ప్రతి ఒక్కరు వారి పట్ల అంకితమయ్యేవారు. క్రమం తప్పకుండా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను పఠించేవారు. ఇందుకు వారు ప్రత్యేకంగా సమయమును కేటాయించేవారు. ఇది కూడ ప్రతి ముబల్లిఘ్, మురబ్బి కొరకు ఒక ముఖ్యమైన గుణపాఠము. పవిత్ర ఖుర్ఆన్ పఠనమును ఎన్నడు విస్మరించేవారు కాదు. ప్రతి రోజు క్రమం తప్పకుండా దినచర్య వ్రాసేవారు. ఖిలాఫత్ ద్వారా తెలిపిన ప్రతి విషయమును శ్రద్ధగా వినేవారు. ఖుత్బాలను ఎల్లప్పుడు శ్రద్ధగా వినేవారు. వినడమే కాక ఆచరించుటకు పూర్తిగా కృషి చేసేవారు. ఎలాంటి సాకులు వెతకకుండా ప్రతి విషయమును ఆచరించుటకు ప్రయత్నించేవారు. జీవితాంకితులకు ఇది కూడ ఒక ముఖ్యమైన విషయము. ఖిలాఫత్‌ను చాలా గౌరవించేవారు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఎంతగానో ప్రేమించేవారు. ఇవన్ని వారి ఉనికిలో చాలా స్పష్టమైన లక్షణములుగా యుండెను. మరొక ముఅల్లిమ్ వజీర్ గారిట్లనిరి. ఎంతో ఉద్వేగభరితంగా తహజ్జుద్, నమాజులు చదువుచుండగా, ప్రతి రోజు పవిత్ర ఖుర్ఆన్ పఠించుచుండగా నేను వారిని ఎల్లప్పుడు చూశాను. ఎంతో ఆప్యాయంగా పలకరించే, ఆచరించే, ఖిలాఫత్‌తో ప్రత్యేక ప్రేమ కలిగి వున్నట్లు చూశాను. బాజమాఅత్ నమాజ్‌ను క్రమం తప్పకుండా చదివేవారు. అతిథి మర్యాదలు చేసేవారు, నిరాడంబరత కలిగి, వృథా ఖర్చులతో దూరముండేవారు. వారింకా ఇలా వ్రాశారు. వారికి పుస్తక పఠన ఆసక్తి యుండెను. ఏ ప్రశ్న అడిగినా ఎంతో ఉత్తమ రీతిలో సమాధానమిచ్చేవారు. ఏ కార్యక్రమము జరిగినా లేదా ఏదేని గుంపులో కూర్చున్నా ప్రత్యేకంగా ప్రయాణములో ఖుద్దామ్‌తో కూర్చున్నప్పుడు తరచుగా జమాఅత్ ప్రస్థావన చేయుచు విశ్వాసపూరిత సంఘటనలను వినిపించేవారు. ప్రతి ఒక్కరితో సత్ప్రవర్తనతో కలిసేవారు. అందుకే ప్రతి ఒక్కరు వారితో యుండుటకు ఇష్టపడేవారు. అల్లాహ్ తఆలా వారి స్థాయిని పెంచుగాక!

మిర్జా ఖుర్షీద్ అహ్మద్ గారి సతీమణి రాకుమారి అమ్తుల్ వహీద్ గారు 10 ఏప్రిల్ 2017 తేదీన రాత్రి 10 గం॥లకు 82 సం॥ల వయసులో మృతి చెందారు. انالله وانا اليه راجعون. వీరు హజ్రత్ మిర్జా షరీఫ్ అహ్మద్ గారి చిన్న కూతురు. మా అత్తమ్మ (తండ్రి గారి సోదరి). హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనవరాలు. హజ్రత్ నవాబ్ ముహమ్మద్ అలి ఖాన్ గారి మనవరాలు. బహిష్తి మఖ్బరహ్ రబ్వాలో వారిని సమాధి చేశారు. సుమారు 29 సం॥లు జమాఅత్‌నకు సేవలందించారు. నమాజుల తరువాత నేను వీరి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతును.

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

.................................................................

.................................................................

.................................................................